## గోదావరి జలాలతో సస్యశ్యామలం: రాష్ట్ర మంత్రి తుమ్మల



2


కెరటం
( సామాన్యుడి ఆయుధం )
న్యూస్
శుక్రవారం 10 జనవరి 2025
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# 95 శాతం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి

- ఫిర్యాదుల కోసం ప్రత్యేక వెబ్‌సైట్
- రెవెన్యూ మంత్రి పొంగులేటి

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

ఇందిరమ్మ లబ్దిదారులకు మరింత పారదర్శకమైన సేవలను అందించాలనే లక్ష్యంతో ఫిర్యాదుల కోసం ఇందిరమ్మ ఇండ్లు గ్రీవెన్స్ మాడ్యూల్‌ను తీసుకురావడం జరిగిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో ఈ గ్రీవెన్స్ మాడ్యూల్‌ను మంత్రి పొంగులేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఏమైనా సమస్యలు ఎదురైతే indirammaindlu.telangana.gov.inకు ఫిర్యాదు చేయవచ్చు. ఈ ఫిర్యాదుపై ఎప్పటికప్పుడు తీసుకున్న చర్యల వివరాలు ఫిర్యాదుదారుని మొబైల్ కు మెసేజ్ ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఎంపీడీవో, పట్టణాల్లో మున్సిపల్ కమీషనర్ ద్వారా సంబంధిత అధికారులకు మిగతా 2లో..



## పర్యాటక ప్రాంతంగా ఖమ్మం ఖిల్లా అభివృద్ధి....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఖిల్లా పైకి వెళ్లే రోప్ వే మార్గం, జాఫర్ బావి పునరుద్ధరణ పనులు, సుందరీకరణ చేసే ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్

5





3

## వీరనారీమణుల ఆధ్వర్యంలో.. ఘనంగా ఫాతిమా షేక్ జయంతి

# పర్ణశాలలో కన్నుల విందుగా రాములోరి జలవిహారా తెప్పోత్సవం

- పవిత్ర గోదావరి నదిలో 5 రౌండ్లు హంస వాహనంపై జల విహారం చేసి కనువిందు చేసిన స్వామి వారు
- జైశ్రీరామ్ నినాదంతో మార్మోగిన గోదావరి నది తీరం
- అధిక సంఖ్యలో తరలివచ్చి కనులారా వీక్షించి తరించిన భక్తజనం
- వైకుంఠ ద్వార దర్శనానికి విస్తృత ఏర్పాట్లు

5



# 95 శాతం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి

(మొదటిపేజీ తరువాయి..)

ఫిర్యాదు వెళ్తుంది. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది, ఎలాంటి మధ్యవర్తులకు తావులేకుండా అర్హులైన వారికే ఇండ్లు మంజూరయ్యేలా పారదర్శకంగా చర్యలు తీసుకుంటుంది. వీలైనంత త్వరితగతిన ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన ఈనెల 8వ తేదీనాటికి హైదరాబాద్ మినహా 32 జిల్లాలలో 95 శాతం పూర్తికాగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 88 శాతం పూర్తయింది. త్వరలో లబ్దిదారుల ఎంపిక పూర్తిచేసి ఇండ్ల నిర్మాణానికి చేపట్టవలసిన కార్యాచరణపై దృష్టి సారించాలని అలాగే అర్హులైన లబ్దిదారులకు ఇండ్లు అందేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మొదటి విడతలో నివాసస్థలం ఉన్నవారికి ఇండ్లు నిర్మించి ఇస్తామని, రెండవ దశలో ప్రభుత్వమే నివాస స్థలంతోపాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తుందని అన్నారు. మొదటి విడతలో వికలాంగులు, ఒంటరి మహిళలు, అనాథలు, వితంతువులు, ట్రాన్స్ జెండర్లు, సఫాయి కర్మచారులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వంలో ఇండ్ల నిర్మాణానికి కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండేదని, ఇప్పుడు ఆ వ్యవస్థను రద్దు చేసి లబ్దిదారులే ఇండ్లు నిర్మించుకునేలా అవకాశం కల్పించాం. లబ్దిదారులు తమ సౌలభ్యాన్ని బట్టి 400 చదరపు అడుగులకు తగ్గకుండా ఎంత విస్తీర్ణంలోనైనా ఇండ్లు నిర్మించుకోవచ్చని చివరి లబ్దిదారుని వరకు ఇండ్ల మంజూరు చేసి నిర్మించే బాధ్యత ఈ ఇందిరమ్మ ప్రభుత్వానిదేనని ఆయన మరోమారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ విపి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## లచ్చిగూడెంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఏర్పాటుచేయాలి

- సిపిఐఎమ్మెల్ మాస్ లైన్ ప్రజా పందా ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో వినతి



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

దుమ్ముగూడెం మండలంలో మారుమూల గ్రామాలకువైద్యం అందుబాటులో ఉండే విధంగా లచ్చి గూడెం గ్రామంలో ప్రభుత్వ ప్రాదమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా పార్టీ ఆధ్వర్యంలో గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా నాయకురాలు కె కల్పన డివిజన్ నాయకులు సాయి అన్న మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ ప్రాంత ప్రజలు ఆరోగ్య సేవలు పొందే వారిని తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంతో ఈ గ్రామాలన్నీ దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోకి వెళ్ళాయని దింతో ఈ ప్రాంత ప్రజలు వైద్యం కోసం దుమ్ముగూడెం మండలం కేంద్రంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకి భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి వెళ్లాలంటే రాయగట్ట నుండి 30 కిలోమీటర్ల దూరం లచ్చిగూడెం నుంచి 25 కిలోమీటర్లు, రామచంద్రుని పేట నుంచి 26 కిలోమీటర్లు ఇలా ఈ ప్రాంత 20 గ్రామాలకు ఇది చూసిన 25 నుండి 30 కిలోమీటర్ల పైనే దూరం పెరిగిందని తెలిపారు. గిరిజనులకు ఆరోగ్య సమస్య వచ్చినప్పుడు అత్యవసర అనారోగ్య సమస్య ఏర్పడినప్పుడు వైద్య సదుపాయం పొందాలంటే ప్రభుత్వ ప్రాథమిక వైద్యం కేంద్రం వెళ్ళాలంటే కనీసం కోసం 30 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుందని అన్నారు. దీంతో సకాలంలో వైద్యం అందక ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడడమే కాక ఇప్పటికే అనేకమంది ప్రాణాలు కూడా విడిచారని తెలిపారు. ప్రభుత్వ అధికారులు మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన ప్రాంతాల ప్రజల సమస్యను దృష్టిలో పెట్టుకొని అన్ని గ్రామాలకు అందుబాటులో ఉండే విధంగా లచ్చిగూడెం గ్రామాల్లో నూతనంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి ఆదివాసి గిరిజన ప్రజలకు సకాలంలో వైద్యం అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ నరసింహారావు బి నరసింహారావు డివిజన్ నాయకులు సుజాత సరళ బాబురావు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలతో సస్యశ్యామలం: రాష్ట్ర మంత్రి తుమ్మల

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



గోదావరి జలాలతో ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయబోతున్నామని, ఆ దిశగా సీతారామ ఎత్తిపోతల పథకం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.గురువారం మంత్రి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో నాబార్డు నిధులతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ కార్యాలయ భవనం, గోదాంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తల్లాడ మండలంతో తనకు చాలా రోజులుగా అనుబంధం ఉందని తెలిపారు. రైతు ప్రాధాన్యతగా ప్రభుత్వం పని చేస్తుందనిఅన్నారు. లిసాగర్ పై లిఫ్టు పెట్టి చివరి భూముల వరకు సాగునీరు తీసుకుని వచ్చామని, చెక్ డ్యాం లు నిర్మించామని, తన చిరకాల కోరిక అయిన గోదావరి జలాలు కూడా రైతుల పొలాలకు త్వరలో రాబోతున్నాయని మంత్రి తుమ్మల అనందం వ్యక్తం చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను పెంచుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని, పరిపాలన పరంగా రైతులకు వెసలుబాటు ఉండే విధంగా నూతన సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే పరమావధిగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నాయకత్వంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ పని చేస్తున్నదని, 2 లక్షల వరకు రైతుల రుణమాఫీ ప్రక్రియ పూర్తయిందని, సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని రైతులకు త్వరలో అకౌంట్ ల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. వరి పంటకు మద్దతు ధరతో పాటు, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ రైతులకు అందడం పట్ల చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా సత్తుపల్లి పరిధిలో యాతాలకుంట వద్ద టన్నెల్ నిర్మాణం ఆగిపోయిందని, ఈ ప్రాజెక్టుపై మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని పనులు పున ప్రారంభించారని అన్నారు. వైరా నియోజకవర్గానికి ప్రత్యామ్నాయ కాలువ నిర్మించారని తెలిపారు. మలేషియా నుంచి పామాయిల్ సాగు ఆధునిక పద్ధతులను పరిశీలించి ఇక్కడ మన రైతులచే అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి గంగాధర్, డిసిసిబి సిఇఓ వెంకట ఆదిత్య, పిఏసీఎస్ గంగదేవిపాడు చైర్మన్ తూము వీరభద్రరావు, డైరెక్టర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా ఏకగ్రీవ ఎన్నిక

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా యలమందల జగదీష్,గుండ్లపల్లి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘ కమిటీ సభ్యులు 12 మంది తెలియజేశారు.గత పాలక కమిటీ గడువు ముగిసినందున సభ్యత్వం తర్వాత అధ్యక్ష కార్యదర్శుల కొరకు షెడ్యూల్ విడుదల చేయడమైనదని, పోటీకి ఎవరూ రానందున ఇద్దరు వ్యక్తులు మాత్రమే అధ్యక్ష కార్యదర్శి పదవులకు నామినేషన్ వేశారని, నిర్ణీత సమయంలో ఎవరూ నామినేషన్ వేయనందున వచ్చిన ఇద్దరినీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.అధ్యక్షులుగా యలమందల



జగదీష్,కార్యదర్శిగా గుళ్ళపల్లి శ్రీనివాసరావు లను మూడు సంవత్సరాల పాటు అధ్యక్ష కార్యదర్శులు కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ఈ



సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన యలమందల జగదీష్ మాట్లాడుతూ నేటి నుంచి సంఘ అభివృద్ధికి తోడ్పడుతూ, సంఘంలో ఏ సభ్యుడికి ఆపద వచ్చినా అన్నివేళలా అందుబాటులో ఉండి సమస్యను పరిష్కరిస్తానని, త్వరలో సభ్యులందరికీ ఐడి కార్డులు అందజేపిస్తానని తెలియజేశారు. తనపై ఎంతో నమ్మకంతో బాధ్యతను అప్పగించిన సంఘ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆలేటి వెంకటప్పయ్య, దోమకొండ నాగేశ్వరరావు, సురభి సైదులు, రావులపాటి శ్రీనివాస్, గుండె మెడ గిరి ప్రసాద్, సూత్రపు శ్రీనివాస్, రాము,తుపాకుల కృష్ణయ్య, నాగవల్లి ప్రభాకర్, రాసామల్ల నరసింహారావు, శ్రీ గాధ శ్రీనివాసరావు, గజ్జల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే మాకు ముఖ్యం

- పీవీఆర్ ఏజెన్సీస్ అధినేత ఉపేందర్









**కామేపల్లి, కెరీర్ న్యూస్ ప్రతినిధి**

రైతు సంక్షేమమే మాకు ముఖ్యమని రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అని ఖమ్మం గాంధీచౌక్ లోని పివిఆర్ ఏజెన్సీస్ అధినేత పావురాల ఉపేందర్ అన్నారు.నాణ్యత... నమ్మకానికి... అసలైన నిర్వచనం... సరయు మంగళం వారి హైబ్రిడ్ సీడ్స్ యష్మిక విత్తనాలు.. ఉత్తమ దిగుబడులు సాధిస్తుందని ఖమ్మంలోని పివిఆర్ ఏజెన్సీస్ అధినేత... యష్మిక సీడ్స్ ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్ పావురాల ఉపేందర్ అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఒకే ఒక్క ఆర్థరైజ్డ్ డీలర్ గా ఉన్న తాను ఈ ఏడాది... మంచి ఫలితాలు ఇస్తున్న యష్మిక హైబ్రిడ్ మిరప విత్తనాలు కావలసినవారు ఖమ్మం గాంధీ చౌక్ లోని పివిఆర్ ఏజెన్సీస్ ను సంప్రదించాలని ఆయన కోరారు. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం గోవింద్రాల, పాత లింగాల గ్రామాలలో బుధవారం యష్మిక సీడ్స్ వ్యవసాయ క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రైతులతో కలిసి రెండు తెలుగు రాష్ట్రాల ఆథరైజ్డ్ డీలర్ పావురాల ఉపేందర్ మాట్లాడుతూ.... ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న యష్మిక సీడ్స్ ను రైతులు బాగా ఆదరిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం పంట ఉన్న పరిస్థితిని గమనిస్తే... మిగతా హైబ్రిడ్ మిర్చి విత్తనాలకు దీటుగా యష్మిక విత్తనాలు ఉత్తమ ఫలితాలు సాధిస్తుందని ఆయన తెలిపారు. విత్తనాలతో పాటు పురుగు మందులు కూడా లభిస్తాయని ఆయన తెలిపారు.

### అన్నదాత అభివృద్ధే దేశాభివృద్ధి... పావురాల ఉపేందర్

అన్నదాత అభివృద్ధే దేశ అభివృద్ధి... రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేసినప్పుడే మంచి దిగుబడులు సాధిస్తారని దానివల్ల రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాడని ఖమ్మం గాంధీ చౌక్ లోని పీవీఆర్ ఏజెన్సీస్ అధినేత సరయు మంగళం వారి హైబ్రిడ్ సీడ్స్ యస్మిక మిరప రకం విత్తనాల ఆథరైజ్డ్ పంపిణీదారుడు పావురాల ఉపేందర్ అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో యష్మిక విత్తనాలు కావలసినవారు తమ షాపును సందర్శించాలని ఆయన కోరారు. నాణ్యత నమ్మకంతో రైతులకు విత్తనాలు సరఫరా చేస్తున్నామని దళారులకు ఆస్కారం లేకుండా నేరుగా రైతులకు అందేలా విత్తనాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ఈ ఏడాది సాగుచేసిన యష్మిక మిర్చి విత్తనాలు మంచి దిగుబడులు సాధించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. రైతుల నుండి మంచి స్పందన వస్తుందని విత్తనాలు కావలసినవారు తమను సంప్రదించాలని ఆయన కోరారు. యష్మిక విత్తనాలు రెండు తెలుగు రాష్ట్రాలలో కేవలం పివిఆర్ ఏజెన్సీ ద్వారా మాత్రమే రైతులకు సరఫరా చేస్తారని మరెక్కడా ఈ విత్తనాలు నేరుగా లభించవని ఆయన తెలిపారు.

# అన్నం సేవలు అజరామరం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

స్థానిక ఏ ఎస్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల శాంతినగర్ ఖమ్మం నందు ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ ను ప్రిన్సిపాల్ ఆర్ గోవిందరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవా బాంధవుడు, అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు గౌరవ అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇంటర్ డీఐఈఓ రవిబాబు మాట్లాడుతూ మానవతా విలువలు కనుమరుగవుతున్న నేటి సమాజంలో కులమతాలకు అతీతంగా ఎందరికో అన్నం ఫౌండేషన్ తరపున సేవలు అందిస్తూ, ఎన్నో అనాధ శవాలకు తమ సొంత ఖర్చులతో అంత్యక్రియలు నిర్వహించి అనాధాశ్రమం నిర్వహిస్తూ ముందుకు వెళుతున్న అన్నం శ్రీనివాసరావు సేవలు ప్రభుత్వం గుర్తించి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పుస్తకంలో వారి గురించి ముద్రించటం నిజంగా అభినందనీయం అని పేర్కొన్నారు. అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్నతనం నుంచి ఎన్నో కష్టాలను అధిగమిస్తూ తన తల్లిదండ్రుల యొక్క ఆశీస్సులతో ఈ సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలి అనే దృక్పథంతో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని విద్యార్థులు తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని వచ్చే విధంగా , సమాజం పట్ల అవగాహనతో మెలగాలని కోరారు. ఇదే కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్ గోవిందరావు మాట్లాడుతూ కరోనా లాంటి క్లిష్ట పరిస్థితులలో అన్నం ఒక ఫ్రంట్ లైన్ వారియర్ గా నిలుచుని సాహసోపేతమైనటువంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు. వారి సేవలను గుర్తించి కళాశాల తరుపున అన్నం శ్రీనివాసరావు ను ఘనంగా సన్మానించుకొనుట జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా శాంతినగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణ కుమారి, ఇన్చార్జి డాన్ బోస్కో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వీరనారీమణుల ఆధ్వర్యంలో.. ఘనంగా ఫాతిమా షేక్ జయంతి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

భారతదేశ తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయులు , ప్రముఖ సంఘ సంస్కర్త ఫాతిమా షేక్ , జయంతి కార్యక్రమాన్ని గురువారం వీరా నాది మనుల వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో సమితి కార్యదర్శి స్పందన నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి , నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసిన అనంతరం సమితి అధ్యక్షురాలు ఉపేంద్ర బాయి , ప్రధాన కార్యదర్శి జ్యోతి , ఉపాధ్యక్షురాలు త్రివేణి , గౌరవ సలహాదారులు సుశీల బాయి , ముఖ్య అతిథులు రావుల వెంకటేశ్వర్లు , బత్తిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఫాతిమా షేక్ సేవలను కొనియాడారు. 1831లో మహారాష్ట్ర పూన్పేలో జన్మించిన ఫాతిమా షేక్ ఆనాడు పూలే దంపతులతో కలిసి మహిళల విద్య కోసం కృషి చేశారని పేర్కొన్నారు. పూలే దంపతులకు తన దగ్గరే ఆశ్రయం కల్పించి , సంఘ సంస్కరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఆమె ఆశలను ఆశయాలను కొనసాగించడమ నిజమైన నివాళి అని ఈ సందర్భంగా వక్తలు కొనియాడుతూ మహిళలు సావిత్రిబాయి పూలే తో పాటు ఫాతిమా షేక్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు కవిత, ప్రమీల, భవాని, కృష్ణవేణి, సుజాత ,ఝాన్సీ, అనిత, సంధ్య, కల్పన, జాన్ బీ ,సుభద్ర ,అనురాధ, నాగేంద్ర, విజయ, పగిడిపల్లి నాగేశ్వరరావు, జావేద్ , రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయికి త్రివేణి విద్యార్థి ఎంపిక



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

జనవరి 7 నుండి జనవరి 9 వరకు మూడు రోజుల పాటు జడ్చర్ల పోలేపల్లి సెజ్ ఎన్ ఎం ఐ ఎం ఎస్ స్కూల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి బాలల విధ్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాల కు చెందిన విద్యార్థి మిల్లెట్స్ ఆవశ్యకత అనే అంశం మీద సెమినార్ లో 9వ తరగతికి చెందిన హరిచందన రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి గెలుపొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనది. ఈ బహుమతిని జడ్చర్ల ఎంఎల్ఏ జనంపల్లి అనిరుధ్ గారు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా సైన్స్ అధికారి శ్రీ జగదీష్, జిల్లా ఎన్ సీఎస్ సీ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు మరియు త్రివేణి స్కూల్ సెంట్రల్ సైన్స్ ఆఫీసర్ సుబ్బారావు గారు పాల్గొన్నారు. ఈ అంశానికి షరీఫ్ గైడ్ టీచరుగా వ్యవహరించారు. బహుమతి సాధించిన విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## రైతు నేత జగ్జత్ సింగ్ దలైవాల్‌కు మద్దతుగా.. జిల్లా వ్యాప్తంగా సంఘీభావం ప్రదర్శనలు

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**వైరా టౌన్, కెరటం న్యూస్**

రైతులు పండించిన పంటలు కు చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు డిమాండ్ చేస్తూ పంజాబ్ హర్యానా సరిహద్దులో ఖనేరీ లో 46 రోజుల నుంచి నిరవధిక నిరహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జత్ సింగ్ దలైవాల్ కు మద్దతుగా జిల్లా వ్యాప్తంగా గురు, శుక్ర శనివారాల్లో సంఘీభావం గా రైతులు ప్రదర్శన, దీక్షలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పిలుపు నిచ్చారు. గురువారం వైరా మున్సిపాలిటీ పరిధిలో గండగలపాడు లో రైతు నేత జగ్జత్ సింగ్ దలైవాల్ ప్రాణాలు కాపాడాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మూలం గా వ్యవసాయం చేస్తున్న రైతులు సంక్షోభం లో ఉన్నారు అని అన్నారు,గత ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా నల్ల చట్టాలను రద్దు చేసి చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు కల్పిస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదు అన్నారు మరోవైపు నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం అమలు చేయాలని ప్రయత్నం చేయడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు అని అన్నారు కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతు నేత జగ్జత్ సింగ్ దలైవాల్ ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు,కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, గ్రామ కార్యదర్శి కామినేని రవి, పల్లె బోయిన కృష్ణ, మచ్చా మణి, మల్లెంపాటి వీరభద్రం, కొంగర సుధాకర్,పల్లె బోయిన వెంకటేశ్వరరావు, కిన్నెర మోతి తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన వారి కుటుంబాలకు ఇన్సూరెన్స్ ఇవ్వాలి



**ఎర్రుపాలెం, కెరటం న్యూస్**

ఎర్రుపాలెం మండల పరిధిలోని అయ్యావారిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు సంఘ సభ్యులుగా కొనసాగుతూ మృతి చెందిన రైతులు గామాసు నారాయణమ్మ,దమందడపు వీరబాబు కుటుంబాలకు సొసైటీ అందిస్తున్న భీమా నగదు 50వేల రూపాయలను వెంటనే అందించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మండల కేంద్ర%శీ% ఎర్రుపాలెం లో గల డీసీసీబీ బ్యాంకు నందు లబ్ధిదారులతో కలిసి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బండి పద్మ పెదకోటేశ్వరరావు హనుమంతరావు జోగయ్య నాగేశ్వరరావు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హైబ్రిడ్ మిర్చిలో లెజెండ్

## నాథ్ సీడ్స్ ఎన్‌సీ హెచ్ 2561

### తెలంగాణ సీడ్స్ ఆధ్వర్యంలో వ్యవసాయ క్షేత్ర ప్రదర్శన గ్రాండ్ సక్సెస్






వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన ప్రదర్శనలో అధిక దిగుబడులు సాధిస్తున్న రైతు రామారావు కు ఈ సందర్భంగా శాలువా తో కంపెనీ ప్రతినిధులు ఆర్థరైజ్డ్ డీలర్ గూడెపు నాగరాజు

**చంద్రుగొండ, కెరటం న్యూస్ ప్రతినిధి**

హైబ్రిడ్ మిర్చి విత్తనాల సాగులో ఈ ఏడాది తెలుగు రాష్ట్రాలలో నాణ్యమైన దిగుబడులు సాధించడంలో నాథ్ సీడ్స్ వారి నూతన వెరైటీ ఎన్సిహెచ్ 2561 అనే రకం విత్తనాలు కూడా రైతులకు నమ్మకమైన దిగుబడులు సాధిస్తున్నాయని నాథ్ సీడ్స్ కంపెనీ జనరల్ మేనేజర్ శివ ప్రసాద్, టెరిటరీ మేనేజర్ వూసయ్య ఖమ్మంలోని ఖమ్మంలోని తెలంగాణ సీడ్స్, పెస్టిసైడ్స్ అధినేత గూడెపు నాగరాజు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శన లో పాల్గొన్న రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ... నూతన వెరైటీ గా నాథ్ సీడ్స్ లెజెండ్ నూతన వెరైటీ ఎన్ ఎన్ సి హెచ్ 2561 అనే హైబ్రిడ్ విత్తనాలను రైతులు ఆదరిస్తున్నారని అన్నారు. ఈ ఏడాది అధిక వర్షాలు, అధిక తుఫానులను తట్టుకొని ఈ రకం విత్తనాలు మంచి దిగుబడులు సాధిస్తున్నాయని వారు తెలిపారు. నమ్మకమైన విత్తనాలను రైతులకు అందించడమే మా లక్ష్యం అని వారు







అన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం గురువాయిగూడెం అనే గ్రామంలో నాద్ సీడ్స్ ఎన్ సి హెచ్ 2561 అనే నూతన వెరైటీ మిర్చి విత్తనాలు సాగుచేసిన వ్యవసాయ క్షేత్ర ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనకు భద్రాద్రి జిల్లాలోని చంద్రుగొండ, జూలూరుపాడు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏన్కూరు, తల్లాడ, దుబ్బ తండా, అనంతారం, రేకంపాడు, గంగారం తండా, గుండెపుడి, గానుగపాడు, తదితర గ్రామాల నుంచి రైతులు తెలిపారు. వైరస్ నల్లి తెల్ల దోమ వివిధ రకాల తెగుళ్ళను తట్టుకుని సమర్థవంతంగా దిగుబడులు ఇచ్చిన నాథ్ సీడ్స్ రైతులకు భరోసా ఇస్తుందని వారు అన్నారు.

**అన్నదాతకు ఘనంగా సత్కారం**

గురువారం భద్రాద్రి జిల్లా చంద్రుగొండ మండలం గురువాయిగూడెం గ్రామంలో నిర్వహించిన వారి నూతన వెరైటీ ఎన్సిహెచ్ 2561 అనే హైబ్రిడ్ మిర్చి సాగుచేసిన రైతు ఆద్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక దిగుబడులు సాధించిన అన్నదాతను సత్కరించుకోవడం మా అదృష్టం అని అన్నారు. వ్యవసాయం లేకపోతే దేశాభివృద్ధి లేదని, అలాంటి వ్యవసాయాన్ని చేపడుతున్న ఆదర్శ రైతులను సన్మానించుకోవడం మనందరి బాధ్యతని వారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల రైతులు నర్సరీ నిర్వాహకులు డీలర్లు రైతులు పాల్గొన్నారు.

## పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి నాయిబ్రాహ్మణ నాయకులు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర నాయిబ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు ఈ రోజు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు గార్లు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో జాయిన్ అయినారు ఈ సందర్భంగా వారిని పార్టీలోకి సరంగా ఆహ్వానించి అభినందనలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు గారు,నగర కాంగ్రెసు కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి లు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు



పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పోట్ల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ దుబ్బకుల వెంకటప్పయ్య గారిని నాయిబ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించడం జరిగింది ఇది తక్షణమే అమల్లోకి వస్తాయని తెలియజేసినారు.. అందరు కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ రషీద్ లు పాల్గొన్నారు. అదే విధంగా ఈ క్రింది నాయి బ్రాహ్మణ నాయకులు కాంగ్రెస్ కండువాలు కప్పుకొని కాంగ్రెసు తీర్థం పుచ్చుకున్నారు యం. హరి, జే. రామారావు, ఆవుదుర్తి శేఖర్, యం.రమేష్, యం.రిషి, యం.రాజేష్, యం.సరోజ, జీ. లోకేష్, జీ, మల్లిక, ఆర్.చరణ్, వెళ్ళమండల్ పద్మ, దినకొండ స్వప్న, తురక హేమ, జంపాల నాగశ్రీ, బలబతుల పార్వతమ్మ, జంపాల సుధాకర్, నరసమ్మ, దాడిగల ఉపేంద్రమ్మ, వి. చంద్రవెంకటేశ్వరరావు, ఏన్కూరు మండలం దుబ్బాకుల వెంకటప్పయ్య, కొనిజర్ల మండలం గుడివిడ వెంకటేశ్వర్లు, చింతకాని మండలం సూత్రపు రాంబాబు, వైరా మండలం కేతవరపు నారాయణ, వివిధ మండలాల కార్యదర్శులు ఖమ్మం అర్బన్ జంపాల రామకృష్ణ, కూసుమంచి ఆళ్లగడప నాగభూషణం, తుముల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతంగా ఖమ్మం ఖిల్లా అభివృద్ధి....

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **ఖిల్లా పైకి వెళ్లే రోప్ వే మార్గం, జాఫర్ బావి పునరుద్ధరణ పనులు, సుందరీకరణ చేసే ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం ఖిల్లా పైకి వెళ్లేందుకు ఏర్పాటు చేయనున్న రోప్ వే, జాఫర్ బావి అభివృద్ధి తో ఖమ్మం పర్యాటక ప్రాంతంగా మారుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం ఖమ్మం ఖిల్లా ప్రాంతం పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దడంలో భాగంగా జాఫర్ బావి పునరుద్ధరణతో పాటు, పర్యాటకులు సురక్షితంగా ఆహ్లాదకర వాతావరణంలో ఖిల్లా పైకి వెళ్లి



సందర్శించే విధంగా రోప్ వే ఏర్పాటుకు కలెక్టర్ ఖిల్లా మెట్ల మార్గం ద్వారా అధికారులతో కలిసి ఖిల్లా పైకి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఖమ్మం ఖిల్లాకు రోప్ వే ఏర్పాటుకు అనువుగా ఉండే మార్గం, ఎక్విప్మెంట్, ఖమ్మం ఖిల్లాకు రావడానికి రోడ్డు అనుకూలత, పార్కింగ్, టాయిలెట్స్ ఏర్పాటుపై పరిసరాలను తిరిగి కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.

అంతకుముందు జాఫర్ బావిని, బావి వైపు జరుగుతున్న అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ డా. శ్రీజతో కలిసి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖిల్లాపై పర్యాటకులకు ఆహ్లాదం కలిగే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మంత్రుల ఆదేశాల మేరకు ప్రజలకు అనుకూలంగా, ఖిల్లాకు పూర్వ వైభవం వచ్చే విధంగా తీర్చిదిద్దుతామని అన్నారు. సందర్శకులు ఖిల్లాకు ఎక్కడా కూడా ఇబ్బందులు కలగకుండా వచ్చేలా ఏర్పాట్లతో పాటు ప్రత్యేక హంగులతో లైటింగ్, అనువైన పార్కింగ్ పనులు ప్రారంభిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, అర్బన్ తహసీల్దారు రవికుమార్, మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు తదితరులు ఉన్నారు.

# పర్ణశాలలో కన్నుల విందుగా రాములోరి జలవిహారా తెప్పోత్సవం

- **పవిత్ర గోదావరి నదిలో 5 రౌండ్లు హంస వాహనంపై జల విహారం చేసి కనువిందు చేసిన స్వామి వారు**
- **జైశ్రీరామ్ నినాదంతో మార్మోగిన గోదావరి నది తీరం**
- **అధిక సంఖ్యలో తరలివచ్చి కనులారా వీక్షించి తరించిన భక్తజనం**
- **వైకుంఠ ద్వార దర్శనానికి విస్తృత ఏర్పాట్లు**

**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో సీతారాముల జలవిహార తెప్పోత్సవ కార్యక్రమం గురువారం సాయంత్రం కనుల విందుగా జరిగింది. ఈ అపురూప ఘట్టాన్ని ఎప్పుడెప్పుడా చూడాలని ఎదురుచూసిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కనులారా వీక్షించి తరించారు. ముక్కోటి పండుగ సందర్భంగా పర్ణశాల ఆలయంలో అధ్యయన ఉత్సవాలలో భాగంగా వివిధ రూపాలలో తొమ్మిది రోజులు పాటు భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు ముక్కోటి ఉత్సవాలలో ముఖ్య ఘట్టాలైన మొదటి ఘట్టం తెప్పోత్సవ జలవిహారం జరపడం కోసం ఆలయంలో దీపారాధన పూజల అనంతరం దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం సాయంకాలం సంధ్య వేళ స్వామి వార్లను పర్ణశాల పురవీధుల మీదుగా పవిత్ర గోదావరి నది లో ఏర్పాటుచేసిన హంస వాహనం వద్దకు తిరువీధి సేవగా స్వామివార్లను తీసుకొని రాగా ఆలయ ముఖ్య అర్చకులు శేషం కిరణ్ కుమార్ ఆచార్యులు భార్గవాచార్యులు, వేద పండితులు



నరసింహ చార్యులు వెంకటాచార్యులు భరద్వాజ చార్యులు మంత్రోచ్చారణల నడుమ పూజలు నిర్వహించి స్వామివార్లను హంస వాహనంపై ఆసీపనింపజేశారు. అనంతరం హంస వాహనాన్ని ప్రారంభించగా గోదావరి నదిలో ఐదు రౌండ్లు జల విహారం గావించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రతి రౌండ్కిస్వామివార్లకు ఆరతిస్తూ భక్తులకు చూపిస్తూ ఉండగా భక్తులు హారతిని కళ్ళకు అద్దుకొని సీతారాములను స్మరించుకున్నారు. హంస వాహనాన్ని ముందుకు నడిపిస్తూ ఉండగా నదీ తీరాన ఉన్న భక్తులు జైశ్రీరామ్ అంటూ భక్తి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పర్ణశాల ఆలయ అధికారులు ఏర్పాటు చేసిన బాణాసంచా కాల్చగా భక్తులకు మిరిమిట్లు గోలిపాయి. ఈ కమనీయ దృశ్యాన్ని తిలకించి పులకించేందుకు దుమ్ముగూడెం చర్ల మండలాల నుండే కాక ఇతర అనేక ప్రాంతాల నుండి పర్ణశాలకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. జలవిహారం అనంతరం స్వామివార్లను పల్లకిపై తిరువీధి సేవగా ఆలయంలోకి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా స్వామివారి పల్లకిని మోసినా,తాకినా మోక్షమని భావించే భక్తులు పల్లకీని మోసేందుకు పల్లకిని తాకేదుకు ఎగబడ్డారు. ఈ తెప్పోత్సవం కార్యక్రమం సందర్భంగా దుమ్ముగూడెం పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయగానీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నది తీరంలో గజ ఈతగాళ్ల ప్రత్యేక మాయ పడవలతో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. స్థానిక పర్ణశాల గ్రామపంచాయతీ నుండి నది తీరంలో ప్రత్యేక లైటింగ్ తో పాటు విస్తృత ఏర్పాటు చేయగా పాఠశాల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి భక్తులకు వైద్య సేవ అందించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్ సిఐ అశోక్ ఎస్సై వెంకటప్పయ్య, ఏఈఓ భవాని రామకృష్ణ పర్ణశాల ఆలయ ఇన్చార్జి అనిల్ కుమార్ ఎం పి ఓ రామకృష్ణారావు గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, నీటిపారుదల శాఖ ఏఈ రాజ్ సుభాష్ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



**వైకుంఠ ద్వార దర్శనానికి విస్తృత ఏర్పాట్లు**

ముక్కోటి ఉత్సవాలలో భక్తులు అత్యంత విశ్వాసంతో భక్తితో నేను చూసే ముఖ్య ఘట్టాలలో ఒకటి వైకుంఠ ద్వార దర్శనం. శుక్రవారం తెల్లవారు జాము నాలుగున్నర గంటల నుండి ప్రారంభమయ్యే వైకుంఠ ద్వార దర్శన కార్యక్రమానికి పర్ణశాల ఆలయ అధికారులు విస్తృత ఏర్పాటు చేశారు. ఆలయానికి ఉత్తరం వైపు ఉన్న ద్వారానికి క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్తు లైట్లు ఏర్పాటుచేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ఉత్తర ద్వారానికి భారీ కర్టెన్లు ఏర్పాటు చేశారు. శుక్రవారం పూజల అనంతరం స్వామివారిని ఉత్తర ద్వారం వైపుఆసీపనింపజేసి నిర్దేశించిన సమయానికి కట్టెను తొలగించి భక్తుల దర్శనానికి అనుమతించనున్నారు. అతి పవిత్రంగా భావించే ఈ ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉంది. ఉత్తర ద్వార దర్శనానికి వచ్చే భక్తులు ఈసారి నదిలో కాకుండా నదీ తీరంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో షవర్లను ఏర్పాటు చేశారు.

# ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులపై ఢిల్లీలో అక్రమ కేసు కొట్టివేత



**న్యూ ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, కేరళ ఎంపీ వి శివదాసన్ సహా 10 మంది నిందితులను 11 సంవత్సరాల సుదీర్ఘ విచారణ తర్వాత గురువారం ఢిల్లీ రోజ్ అవెన్యూ కోర్టు నిర్దోషులుగా తేల్చింది. నిర్దోషులుగా విడుదలైన వారిలో కేరళ రాజ్యసభ సభ్యులు, అప్పటి ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు వి. శివదాసన్ సహా, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర తొలి అధ్యక్షుడు మూడ్ శోభన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నూర్ మహమ్మద్, పగడాల లక్ష్మయ్య, ఎస్.ఎఫ్.ఐ ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి మందుల ఉపేదర్, ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు వై. రాము, ఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు నితీష్ నారాయణ, మాజీ నాయకులు శత్రుప్ ఘోష్, జెఎన్ యు మాజీ నాయకులు ఎన్. రాహుల్ ఉన్నారు. ఈ కేసులో ఆచూకీ తెలియని పద్నాలుగు మందిపై దర్యాప్తు చేయాలని రోజ్ అవెన్యూ కోర్టు ఆదేశించింది. కేరళ హౌస్ హింస కేసులో పది మంది నిందితులను నిర్దోషులుగా విడుదల చేశారు. ఢిల్లీ రోజ్ అవెన్యూ కోర్టు నుండి ఈ తీర్పు వచ్చింది. పది మంది నిందితులు నేరం చేశారని నిరూపించలేమని కోర్టు పేర్కొంది. నిర్దోషులుగా విడుదలైన వారిలో 10 మంది ఉన్నారు. ఈ కేసులో ఆచూకీ తెలియని పద్నాలుగు మందిపై దర్యాప్తు చేయాలని రోజ్ అవెన్యూ కోర్టు ఆదేశించింది. 2013లో సోలార్ కుంభకోణం సందర్భంగా కేరళ హౌస్ వద్ద ముఖ్యమంత్రి ఊమెన్ చాందీ దిష్టిబొమ్మను దహనం చేసిన %ాఖీ×% సభ్యులు నిరసన తర్వాత ఈ కేసు నమోదైంది. అక్రమంగా 14 రోజులు తీహార్ జైల్లో ఉంచారు. కేరళ హౌస్ భవనంలోని కార్ పోర్చ్పై దిష్టిబొమ్మను తగలబెట్టి, దానికి నిప్పు పెట్టడానికి ప్రయత్నించడం వంటి ఆరోపణలపై నిందితులు విచారణను ఎదుర్కొన్నారు. రౌస్ అవెన్యూలోని స్పెషల్ కోర్ట్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్లో 24 మంది నిందితుల్లో ఇప్పటివరకు 10 మందిపై మాత్రమే విచారణ జరిగింది, ఎందుకంటే వారిలో 14 మంది ఆచూకీ తెలియలేదు. కేరళ హెూం కార్యదర్శి బిశ్వనాథ్ సిన్హా సహా సాక్షులు కోర్టు ముందు హాజరయ్యారు. అయితే, నిందితులు చాలా సంవత్సరాల వయస్సు గలవారు కాబట్టి వారిని గుర్తించలేకపోయానని సిన్హా వాంగ్మూలం ఇచ్చాడు. ఈ సంఘటన జరిగినప్పుడు బిశ్వనాథ్ సిన్హా కేరళ హౌస్ అదనపు రెసిడెంట్ కమిషనర్గా ఉన్నారు. ఈ కేసులో నిందితుల తరపున న్యాయవాదులు సుభాష్ చంద్రన్ కెఆర్ మరియు కృష్ణ ఎల్ఆర్ వాదనలు వినిపించగా, ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభిషేక్ వాదనలు వినిపించారు.